

మనం
కడప | అన్నమయ్య


## ముఖ్యమంత్రిని కలిసిన రేవూరి వేణుగోపాల్

రాజంపేట మార్చి 24(మనం న్యూస్) రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని రేవూరి వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు.













# పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

### ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి గార్లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

### 1,15,00,00ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట మనం న్యూస్ మార్చి 24 అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ఒక ఆపన్న హస్తం అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు వర్గ వ్యాప్తంగా వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడు తున్న 65 మందికి గాను మూడు ఎల్ఓసి లకు సంబంధించి ?1,15,00,00 లను వారికి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని,అంతేకాకుండా కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా పేదలు ఆరోగ్య సేవలు పొందవచ్చని వారికైనా ఖర్చులు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చన్నారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎటువంటి సమస్య వచ్చినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ముందు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# బడిలో పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు

### రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట మనం న్యూస్ మార్చి 24: కడప జిల్లా, రాజంపేట నియోజవర్గం, తాళ్లపాక గ్రామానికి చెందిన జనసేన నాయకులు మరియు పాఠశాల పూర్వ విద్యార్థి కొత్తపల్లి నాగేశ్వర రాయల్ గారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న పిల్లలు భోజనం తినడానికి కావలసిన కంచాలు, గ్లాసులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొని పిల్లలకు కంచాలు, గ్లాసులు అందించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తపల్లి నాగేశ్వర రాయల్ గారిని అభినందించారు. తదుపరి పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా చేపడుతున్న భోజనం కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు భోజనం అందించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పాఠశాలలో మీకు గురువులు జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆట పాటలు, చదువుల ద్వారా మీరు నూతన విషయాలను నేర్పిస్తారని. మీరు తరగతి గదిలో చదువుకోవడంతో పాటు, సృజనాత్మకతను పెంపొందించుకుంటారని. మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాల ద్వారా పోషణను కూడా పొందుతారని తెలుపుతూ పిల్లల ఉన్నతి కోసం కష్టపడుతున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విజయ్ కుమార్, కొత్తపల్లి నరేంద్ర, పలుకూరి రవిశంకర్, జవ్వాజి హరి, ఉద్దండం వేణుగోపాల్, మసుల కిరణ్, కొత్తపల్లి వాసు, జవ్వాజి హరికృష్ణ, ఉద్దండం సుబ్రహ్మణ్యం, ముత్యాల ప్రభాకర్, వీరనాల సాయి, కొత్తపల్లి వెంకటేష్, కొమ్మినేని దినేష్, గోపుగారి విజయ్ కుమార్ రెడ్డి, కోనేటి హరి, జవ్వాజి విష్ణు, రుద్రరాజు నాగేశ్వరరావు, ఆత్మకూరు రామగోవిందరాజు, గూడూరు శ్రీనివాసరాజు, బాలరాజు సుమన్, ఎర్రం రాజు రాజశేఖర్, గూడూరు రంగరాజు, రామేటి ఆంజనేయరాజు, రేనాటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# బ్రాహ్మణ సంక్షేమం కూటమితోనే సాధ్యం

### నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట మనం న్యూస్ మార్చి 24 బ్రాహ్మణుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉన్నామని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం నాడు రాజంపేట పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నందు బ్రాహ్మణులతో సమావేశమై వారి యోగక్షేమాలను చమర్తి జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రాచీన విశిష్టత కలిగిన హత్యరాల పరశురామ ఆలయ విశిష్టతలను మరింత విస్తరింప చేయాలన్నారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులకు అన్నివేళలా అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని వారికి భరోసా కల్పించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారిని చమర్తి జగన్ మోహన్ రాజు దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో హత్యరాల, ఆంజనేయ స్వామి దేవస్థానాల చైర్మన్లు, రాజంపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఒంటిమిట్ట మార్చి 24(మనం న్యూస్): ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుని సన్నిధులు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 11.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు "హరిద్రా ఘటనం"

ఒంటిమిట్ట మార్చి 24(మనం న్యూస్) : ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు మార్చి 25న "హరిద్రా ఘటనం"(పసుపు దంచే కార్యక్రమం) తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్ధంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాల తయారీకి ఉపయోగిస్తారు.



# నందలూరు సర్వసభ్య సమావేశం రద్దు వెనక రాజకీయ కుట్రలు

**మేడా బ్రదర్స్ అవినీతి బాగోతం బయటపడుతుందనే భయంతోనే సమావేశం రద్దు..?**

**అధికారుల అండతోనే సమావేశం రద్దు.. అధికారులు కూటమిలో పనిచేస్తున్నారా....వైసిపి తొత్తులుగా ఉన్నారా..?లి తప్పు చేసిన ఏ ఒక్కరినీ ఉపేక్షించను..**

**సింగల్ విండో చైర్మన్ సమావేశానికి అర్హుడు కాడా..? - వైసీపీ నేతల అక్రమాలు దౌర్జన్యాలకు ఇక చెల్లుచీటీ.**

**తీవ్రస్థాయిలో మండిపడ్డ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**





నందలూరు మనం న్యూస్ మార్చి 24 నందలూరు మండల సర్వసభ్య సమావేశం జరుగు నుండగా ఎంపీపీ మేడా భాస్కర్ రెడ్డి కుట్రలు మేరకే సమావేశాన్ని అర్ధాంతరంగా రద్దు చేశారని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు. సమావేశానికి హాజరై ప్రజా ప్రతినిధులు,అధికారులకు దిశా నిర్దేశం చేయనున్న ఈ సమయంలో సర్వసభ్య సమావేశం రద్దు నిర్ణయం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అంతేకాకుండా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు అధికారులు, అనధికారులకు సైతం సమావేశానికి పిలుపునిచ్చి సింగిల్ విండో చైర్మన్‌కు సమాచారం కూడా లేకపోవడం వెనుక రాజకీయ కుట్రలున్నాయని చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు. తాను అడుగుపెడితే సింగిల్ విండో చైర్మన్ నుంచి ఇప్పటిదాకా నందలూరు మండలంలో వైసీపీ నేతలు,మేడా సోదరులు చేసిన అవినీతి భాగోతం బయటపడుతుందన్న భయంతోనే సమావేశాన్ని రద్దు చేశారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు అక్రమాలకు తావుండదని,కూటమి ప్రభుత్వంలో వైసిపి నేతల ఆగడాలకు చెల్లుచీటీ తప్పదని తీవ్రంగా చమర్తి హెచ్చరించారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల అక్రమాలకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని, వారు కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్నారా లేక,వైసిపి తొత్తులుగా వ్యవహరిస్తున్నారా అని చమర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఆశయాలు,లక్ష్యాలు నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అలాకాకుండా తోక జాడిస్తే వైసీపీ నేతలతో పాటు అధికారులు కూడా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు గారు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికారుల్లో మార్పు రాకుంటే మాత్రం వేటు తప్పదని మరోసారి హెచ్చరించారు.



## గ్రామస్థాయిలో నీటి నాణ్యత పరీక్షలకు ఏఎఫ్‌టికే కిట్లు అవగాహన కార్యక్రమం

పుల్లంపేట మార్చి 24 (మనం న్యూస్) పుల్లంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనంలో మంగళవారం రూరల్ వాటర్ సప్లై శాఖ ఆర్డబ్ల్యూఎస్ జిల్లాస్థాయి అధికారులు ఆదేశానుసారం ఏ ఈ దినేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ కిట్ ఏ ఎఫ్ కె పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొన్న మండల ఎంపీడీవో జయ శ్రీ మాట్లాడుతూ గ్రామస్థాయిలో తాగునీటి నాణ్యతను పరీక్షించడం చాలా ముఖ్యమని అన్నారు ఏ ఎఫ్ టికెట్ ద్వారా నీటిలో పీహెచ్, క్లోరిన్, ఫ్లోరైడ్, ఐరన్ వంటి రకాల పరీక్షలు నిర్వహించి నీరు త్రాగేందుకు అనుకూల మా కాదా అనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చున్నారు ఏ ఈ దినేష్ మాట్లాడుతూ ప్రజలు శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ టెస్ట్ కిట్లను గ్రామాలలో ఉపయోగించి నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా నీటి శుభ్రత పై ప్రజల్లో చైతన్యం పెంపొందు తుందని అభిప్రాయపడ్డారు ,ఈ సమావేశ కార్యక్రమంలో ఏవో శ్రీధర్ రెడ్డి ,డిప్యూటీ ఎంపీడీవో సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆనంద్ ,అవినాష్, తిలక్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఎంఎల్ హెచ్ లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు:సీఐ



ముద్దనూరు,మార్చి,24,(మనం న్యూస్): మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో మంగళవారం భూ వివాద సమస్యపై సమాచారం సిఐ నగేష్ బాబుకు సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సివిల్ కోర్టు ద్వారా ప్రశాంతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరువర్గాల వారికి సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కొసినాపల్లె గ్రామంలో గంగమ్మ జాతర



ముద్దనూరు, మార్చి, 24, (మనం న్యూస్): మండల పరిధిలోని కొసినాపల్లె గ్రామంలో 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పాలేటమ్మ గంగమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామదేవతను ప్రత్యేక అలంకరణ, ఒంటి కొమ్ము బొల్లి ఆవు గ్రామంలో ఊరేగింపు, కాటమరాజు కథ మొదలైనటువంటి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## సాగు భూమికి హక్కులు కల్పించాలి



పెనగలూరు(మార్చి 24),మనం న్యూస్:మండల పరిధిలోని సిద్దవరం రెవెన్యూ విలేజ్ లోని సర్వే నెంబర్ 493/1 లో ఉన్న భూమి ని తాళ్ళపాక గంగమ్మ అనే మహిళ గత కొన్నేళ్ళు గా సాగు చేసుకుంటూ జీవనం సాగించుకుంటు ఉన్నానని హక్కులు కల్పించాలని బాధితురాలు కోరారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ తాను సాగు లో ఉన్న భూమి కి వేరొక వ్యక్తి దొంగ పత్రాలు పుట్టించి భూమిని కాజేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు గ్రామంలో విచారించి నేను సాగు చేసుకుంటున్న భూమికి హక్కులు కల్పించాలని ఆమె కోరారు. మండల సర్వేయర్ ప్రభాకర్, విలేజ్ సర్వేయర్‌లు కొలతలు వేశారు. పూర్తి నివేధికను తహశీల్దార్‌కు సమర్పిస్తామని మండల సర్వేయర్ తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం



ఒంటిమిట్ట , మార్చి 24 (మనం న్యూస్) జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట పోలీసులు, హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధాలపై అవగాహన కల్పిస్తూ మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట ఏ.ఎస్.పీ మనోజ్ రామనాథ్ హెగ్డే మాట్లాడుతూ . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాలపై వివరించి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవి విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వినియోగం పెరిగి పోవడంతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలలో వెళ్లే సమయంలో ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మారథాన్ ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ నుండి దర్జీపల్లి క్రాస్ వరకు సాగింది. కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్మించి ప్రజలకు రోడ్డు భద్రతపై, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల స్కిట్స్:** రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక విశేషంగా ఆకట్టుకుంది. ప్రజలు ఆసక్తిగా తిలకించారు.కార్యక్రమంలో రాజంపేట ఏ.ఎస్.పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తో పాటు ఒంటిమిట్ట సి.ఐ నరసింహరాజు, ఒంటిమిట్ట ఎస్ ఐ శ్రీనివాసులు, సిద్దవటం ఎస్.ఐ హారిక, పోలీస్ సిబ్బంది, ఒంటిమిట్ట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



పుల్లంపేట మార్చి 24 (మనం న్యూస్) మండల పరిధి లో అప్పారావుపేట గ్రామంలో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో నిర్వహించేటటువంటి శిక్షణ కార్యక్రమంలో రైతులు పాల్గొని సంబంధిత అంశాలను రైతులు పాటించవలనని రైతులను కోరారు ,అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి రైతన్న సేవా కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ బి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రైతులను కోరుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పద్ధతుల మీద రైతులకు అవగాహన కల్పించారు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు సూచించారు గ్రామ అభ్యుదయ రైతు ముస్తాక్ మాట్లాడుతూ రైతులు అధికారులు చెప్పినటువంటి అంశాలను పాటిస్తూ అదే విధంగా పరిస్థితులను అనుగుణంగా పంట మార్పిడి చేసుకుంటూ రైతులు సంక్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు మండల రిసోర్స్ పర్సన్ భాష మాట్లాడుతూ పండించిన పంటలకు విలువ పెంచడానికి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు రైతులు ఒకే పంటలను అధిక విస్తీర్ణంలో వేయకుండా అరటి బొప్పాయి వాటి స్థానాలలో డ్రాగన్ కోకో కొబ్బరి పంటలేసుకోవాలని ఆయన అన్నారు కస్టర్ రిసోర్స్ పర్సన్ బుజ్జమ్మ మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో ఉద్యాన పంటలు నీటి ఎద్దడికి గురికా కుండా అంతర్ పంటలుగా నవధాన్యాలు చల్లుకోవాలని అన్నారు

## రైల్వేకోడూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయండి



చిట్వేలి మార్చి 24 మనం న్యూస్ ప్రతినిధి: రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ తుంగా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్వేలులో ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు శాసనసభ నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం సముచితమైన దని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు బాలాజీ జిల్లాను ఏర్పాటు చేసి రైల్వే కోడూరును బాలాజీ జిల్లాలో కలపాలని అప్పట్లో ప్రజలు కోరారని ఆయన గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో ఐదు మండలాలున్నాయి. కోడూరు, చిట్వేలి, పెనగలూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట మండలాలు రాజంపేట రెవెన్యూ డివిజన్ లో ఉండగా ప్రస్తుతం తిరుపతి రెవెన్యూ డివిజన్ లో చేర్చారు. పర్యవసానంగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి తిరుపతి రెవిన్యూ డివిజన్ దూరమవుతుందని అన్నారు. ఐదు మండలాలతో మడకశిర, బనగానపల్లె రెవెన్యూ డివిజన్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు కావున పనిలో పనిగా కోడూరు, చిట్వేలి, పెనగలూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట మండలాలతో రైల్వే కోడూరు రెవెన్యూ డివిజన్ ను కూడా ఏర్పాటు చేస్తే పరిపాలనకు సౌలభ్యంగా ఉంటుందని ఆయన సూచించారు. రైల్వే కోడూరు ఐదు మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం వెంటనే రైల్వే కోడూరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఆయన కోరారు.



## క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న రాష్ట్ర చైర్మన్ కెకె చౌదరి

చిట్వేలి మార్చ్ 24 మనం న్యూస్ ప్రతినిధి: ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర భవిష్యత్ నేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ తెలియజేయడం జరిగిందని రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సోమవారం నూతన క్లస్టర్ ఇంచార్జులకు కేస్ స్టడీస్ మరియు బృంద చర్చలు అనే అంశం పైన 6వ బ్యాచ్ క్లస్టర్ ఇంచార్జ లకు శిక్షణ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కెకె చౌదరి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు అలాగే తెలుగుదేశం పార్టీ వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరికి తెలపడం జరిగింది. ఈ విషయం పైన ఆయన సానుకూలంగా స్పందించి మీకున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకీ, విద్యాశాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర చైర్మన్ క్లస్టర్ ఇంచార్జ్ లకు హామీ ఇవ్వడం జరిగింది.



## ప్రొద్దుటూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ నిధిమీనా

ప్రొద్దుటూరు మార్చి 24 మనం న్యూస్: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం పట్టణం నందు పర్యటించిన జిల్లా జాయింట్ కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి నిధిమీనా పట్టణంలోని కొర్రపాడు రోడ్డు నందు ప్రమాదాలు జరిగి చాలా మంది మరణించడం జరుగుతుందని ఇటీవల ప్రమాదం జరిగి మరణించిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదాలు అరికట్టాలంటే రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,బొల్లవరం మున్సిపల్ ప్లాట్లను తొందరగా వేలం వేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని, MIG లేఔట్‌ను తొందరగా అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సూచనల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి నిధిమీనా కి తెలియజేసిన మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, MRO గంగయ్య, మున్సి పల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.